



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం 17 డిసెంబర్ 2022


### చైనా యుద్ధానికి సిద్ధమవుతుంటే

## మోదీ సర్కార్ నిద్రపోతోంది..



**జైపూర్:** పొరుగు దేశమైన చైనా యుద్ధానికి సిద్ధమవుతుంటే, మోదీ ప్రభుత్వం మాత్రం ఆ విషయాన్ని దాచిపెడుతోందని, నిద్రపోతున్నట్టు కనిపిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ ప్రాంతంలో గత శుక్రవారం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్న నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్రలో భాగంగా రాజస్థాన్‌లో యాత్ర సాగిస్తున్న రాహుల్ శుక్రవారంనాడు నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, చైనా నుంచి ఎదురవుతున్న ముప్పును దాచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం

వివరాలు 2 లో..

### మొండి బాకీలు

## 10 లక్షల కోట్లు రద్దు..

### వెల్లడించిన ఆర్థిక మంత్రి



ఐదు సంవత్సరాల్లో బ్యాంక్‌లు మొండి బాకీలు 10,09,511 కోట్ల రూపాయలను రద్దు చేశాయి. రాజ్యసభలో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ వివరాలు తెలిపారు. నాలుగు సంవత్సరాలు దాటిన మొండి బకాయిలను బ్యాంక్‌లు రైటాఫ్ పేరిట తమ బ్యాలెన్స్ షీట్ల నుంచి తొలగిస్తాయని తెలిపారు. రైటాఫ్ చేయడమంటే సాంకేతికంగా రద్దు చేసినట్లేనని, అయితే రుణాలను పూర్తిగా మాఫీ చేసినట్లు కాదని ఆర్థిక మంత్రి వివరించారు. బ్యాంక్‌లు రైటాఫ్ ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తుంటాయని,ర్బీఐ మార్గదర్శకాలను అనుసరించి సంబంధిత బ్యాంక్ బోర్డు ఆమోదం మేరకు ఈ నిర్ణయం తీసుకుంటాయని చెప్పారు.

వివరాలు 2 లో..

## మూసీ ప్రక్షాళన కోసమే మోదీని కలిశాను : కోమటిరెడ్డి

### రాజకీయాల గురించి ఇప్పుడు మాట్లాడను.. మూసీ కోసం కేసీఆర్‌ను కూడా కలుస్తాను



**న్యూఢిల్లీ,** ఎన్నికలకు ఒక నెల రోజులు ముందు మాత్రమే తాను రాజకీయాల గురించి మాట్లాడతానని, ఇప్పుడు మాట్లాడదని కాంగ్రెస్ ఎంపీ (భువనగిరి) కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశం అనంతరం ఆయన ఢిల్లీలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం గం. 12.10 సమయంలో ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని పార్లమెంటులోని ప్రధాని కార్యాలయంలో కలిశారు. సుమారు 20 నిమిషాల పాటు చర్చించారు. ఈ సందర్భంగా ప్రధానితో మూసీ నది ప్రక్షాళన, హైదరాబాద్ %--% విజయవాడ రహదారి విస్తరణ, యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ విస్తరణ, భువనగిరి కొండపైకి రోప్ వే తదితర అభివృద్ధి పనుల

వివరాలు 2 లో..

### పేదవాడికి, పెత్తందారికి

# మధ్య యుద్ధం..

### సచివాలయాల్లో ఎమ్మెల్యేలు 6-7 గంటలు ఉండాల్సిందే..

**అమరావతి:** సచివాలయాల్లో ఎమ్మెల్యేలు 6-7 గంటలు ఉండాల్సిందే అని ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు ఎవరినీ మభ్యపెట్టే ప్రయత్నం చేయవద్దని జగన్ ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వం పొరపాట్లు చేస్తే నష్టపోయేది ప్రజలే అని సీఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న యుద్ధం కులాల ఆధారంగా కాదని.. పేదవాడికి, పెత్తందారికి మధ్య జరిగే యుద్ధమని సీఎం జగన్ చెప్పారు. మన దగ్గర చాలా సమయం ఉందని, ప్రజలు అధికారం ఇచ్చింది చలాయించడానికి కాదని.. సేవ చేయడానికి సీఎం జగన్ అన్నారు.



## కీవ్‌పై భీకర దాడికి.. రష్యా 2 లక్షల మంది సైనికులను సిద్ధం చేస్తోంది : ఉక్రెయిన్



వివరాలు 2 లో..



## జనవరి 6న కేఆర్ఎంబీ భేటీ..

### నీటి వాటాలపై చర్చించాలని ఏపీ, తెలంగాణకు లేఖలు

**హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్:** తెలుగురాష్ట్రాల మధ్య కృష్ణానదీ జలాల వివాదం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. నీటి వాటాల పెంపుకోసం తెలంగాణ పట్టుపడుతుండగా పోతిరెడ్డి పాడు హెడ్ గెగ్యూలేటర్ సామర్థ్యం పెంపును ఆంధ్రప్రదేశ్ సమర్థించుకుంది. అయితే ఇటీవల జరిగిన రిజర్వాయర్ల మేనేజ్ మెంట్ కమిటీ సమావేశాలు అర్ధాంతరంగా ముగియడం,ఆర్ఎంసీ కన్వీనర్ గా వ్యవహరించిన రవికుమార్ పిళ్లే సిడబ్ల్యూసీ కి బదిలి కావడంతో తిరిగి సమావేశాలు నిర్వహించేందుకు కెఆర్ఎంబీ నిర్ణయించింది. ఈ మేరకు జనవరి 6వ తేదీన నిర్వహించనున్న సమావేశాల్లో పాల్గొని అభ్యంతరాలపై

వివరాలు 2 లో..

## ఐర్లాండ్ ప్రధానిగా రెండోసారి ఎన్నికైన భారత సంతతి వ్యక్తి



2

# చైనా యుద్ధానికి సిద్ధమవుతుంటే మోదీ సర్కార్ నిద్రపోతోంది..



**జైపూర్:** పొరుగు దేశమైన చైనా యుద్ధానికి సిద్ధమవుతుంటే, మోదీ ప్రభుత్వం మాత్రం ఆ విషయాన్ని దాచిపెడుతోందని, నిద్రపోతున్నట్టు కనిపిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ ప్రాంతంలో గత శుక్రవారం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్న నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్రలో భాగంగా రాజస్థాన్‌లో యాత్ర సాగిస్తున్న రాహుల్ శుక్రవారంనాడు నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, చైనా నుంచి ఎదురవుతున్న ముప్పును దాచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. చైనా చొరబాట్లకు మాత్రమే పరిమితం కాకుండా యుద్ధానికి సన్నద్ధమవుతోందని చెప్పారు. కేంద్రం మాత్రం చైనాకు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా లేదన్నారు. భారత్‌కు చెందిన 200 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా తమ అధీనంలోకి తీసుకుందని రాహుల్ ఆరోపించారు. "చైనా నుంచి ముప్పు ఉందని నాకు చాలా స్పష్టంగా అనిపిస్తోంది. గత రెండుమూడేళ్లుగా ఈ విషయం చాలా స్పష్టంగా చెబుతూ వస్తున్నా. చైనా నుంచి ఎదురవుతున్న ముప్పు విషయాన్ని దాచిపెట్టడం కానీ, నిర్లక్ష్యం చేయడం కానీ జరక్కూడదు" అని రాహుల్ అన్నారు. బీజేపీ వ్యక్తిగతంగా తన ప్రతిష్టను, కాంగ్రెస్ ప్రతిష్టను దిగజార్చేందుకు ఒక పద్ధతి ప్రకారం ప్రచారం సాగిస్తోందంటూ రాహుల్ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ సైద్ధాంతిక విలువలకు కట్టుబడిన పార్టీ అని, ఫాసిజానికి పూర్తి వ్యతిరేకమని స్పష్టం చేశారు.

**వేగంగా స్పందించిన బీజేపీ...**

చైనా యుద్ధానికి సన్నద్ధమవుతున్నా, కేంద్రం నిమ్మకు నీరెత్తుతున్నట్టు వ్యవహరిస్తోందంటూ రాహుల్ గాంధీ చేసిన విమర్శలపై బీజేపీ వెంటనే స్పందించింది. భారత సాయుధ బలగాల శౌర్యాన్ని రాహుల్ అనుమానిస్తున్నారంటూ విరుచుకుపడింది. యూనిఫాంలో ఉన్న భారత బలగాలు చైనా సైనికులపై ఎలా విరుచుకుపడ్డారనేది ఒక్క రాహుల్ గాంధీ మినహా ప్రతి భారతీయుడు వీక్షించి, గర్వించారని, చైనీయులతో కుదుర్చుకున్న ఎంఓయూ కారణంగానే రాహుల్ ప్రతిసారి మన బలగాల శక్తిసామర్థ్యాలను సందేహిస్తుంటారని, ఆయన కుటుంబం చైనీయుల ఆదరాభిమానాలు పొందుతూ, ఆర్జీ ఫౌండేషన్‌కు నిధులు అందుకుంటోందని బీజేపీ ఐటీ విభాగం ఇన్‌చార్జి అమిత్ మాలవీయ ఒక ట్వీట్‌లో విమర్శించారు.

# జనవరి 6న కేఆర్ఎంబీ భేటీ..



**హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్:** తెలుగురాష్ట్రాల మధ్య కృష్ణానదీ జలాల వివాదం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. నీటి వాటాల పెంపుకోసం తెలంగాణ పట్టుపడుతుండగా పోతిరెడ్డి పాడు హెడ్ గెగ్యూలేటర్ సామర్థ్యం పెంపును ఆంధ్రప్రదేశ్ సమర్థించుకుంది. అయితే ఇటీవల జరిగిన రిజర్వాయర్ల మేనేజ్ మెంట్ కమిటీ సమావేశాలు అర్థాంతరంగా ముగియడం,ఆర్ఎంసీ కన్వీనర్ గా వ్యవహరించిన రవికుమార్ పిళ్లే సిడబ్ల్యూసీ కి బదిలి కావడంతో తిరిగి సమావేశాలు నిర్వహించేందుకు కెఆర్ఎంబీ నిర్ణయించింది. ఈ మేరకు జనవరి 6వ తేదీన నిర్వహించనున్న సమావేశాల్లో పాల్గొని అభ్యంతరాలపై చర్చించాలని కోరుతూ కేఆర్ఎంబీ తెలుగు రాష్ట్రాల ఈఎన్సీలకు లేఖలు రాసింది. జస్టిస్ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ ముందు కృష్ణా నదీ జలాల వివాదాలపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.

6 జనవరి 2023 న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ జలసౌధాలో జరగనున్న ఈ సమావేశానికి తెలుగు రాష్ట్రాల ప్రతినిధులు హాజరై తమ అభ్యంతరాలను, డిమాండ్లను తెలపాలని కెఆర్ఎంబీ కోరింది. ఈ మేరకు ఆంధ్ర,తెటలంగాణ రాష్ట్రా ఈఎన్సీలకు కెఆర్ఎంబీ సభ్యకార్యదర్శి రాయిపురే నోటీసులు ఇచ్చారు. రాష్ట్రాల్లో ఉన్న సమస్యలపై ఎజెండాలో చేర్చేందుకు ప్రతిపాదనలు పంపాలని రాయిపురే కోరారు. ప్రధానంగా బోర్డు నిర్వహణ, నిధులు, గెడిట్ నోటిఫికేషన్ అమలు, ప్రాజెక్టుల స్వాధీనం, నిర్వహణ, జలవిద్యుత్ ఉత్పత్తి, రెండురాష్ట్రాల మధ్య నీటి వాటా పై చర్చించనున్నట్లు రాయిపురే తెలిపారు. ప్రధానంగా రెండురాష్ట్రాల మధ్య నీటి వాటాల వివాదం, అనుమతులు లేని ప్రాజెక్టులు, మిగులు జలాల పంపిణీ, పరస్పర ఫిర్యాదులపై కృష్ణా నదీ యాజమాన్యం బోర్డు చర్చించేందుకు సిద్ధంగా ఉందని తెలిపింది.

# కీవ్‌పై భీకర దాడికి.. రష్యా 2 లక్షల మంది సైనికులను సిద్ధం చేస్తోంది : ఉక్రెయిన్

ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. క్రెమ్లిన్ దాడిలో ఉక్రెయిన్ పూర్తిగా ధ్వంసమవుతోంది. రష్యాను నిలువరించేందుకు అక్కడి సైనికులు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంపై ఉక్రెయిన్ కమాండ్ ఇన్ చీఫ్ జనరల్ వలేరీ జాలుజ్నీ కీలక వ్యాఖ్యలు చేశారు. 2023 తొలి నెలల్లో రష్యా భీకర దాడులకు పాల్పడే అవకాశం ఉందని అన్నారు. ఇటీవల బ్రిటీష్ వీక్లీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో రష్యా భీకర దాడులకు పాల్పడొచ్చు. జనవరి చివర్లో దాడులు మొదలైనా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం రష్యా దాడులను తగ్గించడం కూడా యుద్ధ వ్యూహంలో భాగమే. ఈ గ్యాప్‌లో తమ సైనిక బలగాలను పెంచుకోవడం ద్వారా మళ్లీ యుద్ధానికి పూర్తి స్థాయిలో సిద్ధమవుతుంది. యుద్ధానికి సంబంధించి ఇది చాలా వ్యూహాత్మక నిర్ణయం. ప్రస్తుతం రష్యా రెండు లక్షల మంది సైనికులను సిద్ధం చేసుకుంటోంది. రాజధాని కీవ్‌పై రష్యా దళాలు మరోసారి విరుచుకుపడతాయనడంలో నాకు ఎలాంటి సందేహం లేదు' అని చెప్పుకొచ్చారు. అయితే ప్రస్తుతం తమ ముందున్న ప్రధాన లక్ష్యం ఫ్రంట్‌లైన్ ను కాపాడుకోవడమే అని వలేరీ జాలుజ్నీ అన్నారు. రాబోయే రోజులను దృష్టిలో పెట్టుకుని అందుకు పూర్తి సన్నద్ధమవుతున్నట్లు చెప్పారు. రష్యా మరోసారి విరుచుకుపడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎన్ని ట్యాంకులు, ఆయుధాలు, సైనికులు కావాలనే విషయంలో తాము కూడా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. 'మా భూభాగాన్ని కొంత కూడా వదులుకోవడానికి సిద్ధంగా లేము. యుద్ధంలో మా శత్రువును జయిస్తామనే నమ్మకం మాకు ఉంది. అయితే మాకు యుద్ధ వనరులు చాలా అవసరం. 300 యుద్ధ ట్యాంకులు, 600 నుంచి 700 వరకు ఇన్ఫాంట్రీ ఫైటింగ్ వెహికిల్స్ 500 హొవిట్జం లు అవసరం' అని అన్నారు.

# మొండి బాకీలు 10 లక్షల కోట్లు రద్దు..



ఐదు సంవత్సరాల్లో బ్యాంక్‌లు మొండి బాకీలు 10,09,511 కోట్ల రూపాయలను రద్దు చేశాయి. రాజ్యసభలో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ వివరాలు తెలిపారు. నాలుగు సంవత్సరాలు దాటిన మొండి బకాయిలను బ్యాంక్‌లు రైటాఫ్ పేరిట తమ బ్యాలెన్స్ షీట్ల నుంచి తొలగిస్తాయని తెలిపారు. రైటాఫ్ చేయడమంటే సాంకేతికంగా రద్దు చేసినట్లేనని, అయితే రుణాలను పూర్తిగా మాఫీ చేసినట్లు కాదని ఆర్థిక మంత్రి వివరించారు. బ్యాంక్‌లు రైటాఫ్ ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తుంటాయని, ఆర్బీఐ మార్గదర్శకాలను అనుసరించి సంబంధిత బ్యాంక్ బోర్డు ఆమోదం మేరకు ఈ నిర్ణయం తీసుకుంటాయని చెప్పారు.

రుణాలను రైటాఫ్ చేసినప్పటికీ వాటిని తీసుకున్న వారు వాటిని చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. రైటాఫ్ వల్ల రుణాలు తీసుకున్న వారికి ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. బ్యాంక్‌లు కూడా సివిల్ కోర్టుల్లో దావాలు వేయడం, రుణ రికవరీ ట్రిబ్యూనళ్లను ఆశ్రయించడం, దివాలా స్మృతి కింద కేసులు నమోదు చేయడం, నిరర్ధక ఆస్తుల విక్రయం వంటి ప్రక్రియల ద్వారా రుణాలను రికవరీ చేస్తున్నాయని ఆర్థిక మంత్రి తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో ఇలా రైటాఫ్ చేసిన రుణాల్లో 1,32,036 కోట్లు బ్యాంక్‌లు వసూలు చేశాయని, ఇలా మొత్తం ఇప్పటి వరకు 6,59,596 కోట్లు వసూలు చేసినట్లు నిర్మలాసీతారామన్ తెలిపారు.

బ్యాంక్‌ల మొండి బాకీల విషయంలో ఆయా బ్యాంక్ అధికారులే ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారణ అయ్యిందని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఈ ఐదు సంవత్సరాల్లో ఎన్‌పీఏలకు సంబంధించి 3,312 మంది బ్యాంక్ అధికారులను జవాబుదారీ చేస్తూ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇంకా కొన్ని బ్యాంక్‌లు మాత్రమే బ్లాక్‌చైన్ టెక్నాలజీని పరిమితంగానే వినియోగిస్తున్నాయని తెలిపారు. ఇండియన్ బ్యాంక్స్ బ్లాక్‌చైన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ(ఐబీబీఐసీ) బ్యాంక్‌లకు డిస్ట్రిబ్యూటెడ్ లెడ్జర్ టెక్నాలజీ(డీఎల్‌టీ) సొల్యూషన్స్‌ను బ్యాంక్‌లకు అందిస్తోంది. బ్యాంక్‌ల్లో బ్లాక్‌చైన్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచేందుకు ఇది కృషి చేస్తున్నది. ఐబీబీఐసీలో 18 ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంక్‌లు భాగస్వాములుగా ఉన్నాయి.

బ్యాంక్‌ల్లో బ్లాక్‌చైన్ టెక్నాలజీని వినియోగించేందుకు కావాల్సిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం, దీని ద్వారా వివిధ రకాల స్కీమ్‌లు, సర్వీస్‌లను అందించేలా ఆర్బీఐ పర్యవేక్షిస్తోందని ఆర్థిక మంత్రి వివరించారు. బ్యాంక్‌లు టెక్నాలజీ ఆధారిత సేవలను ప్రారంభించేందుకు ఐబీబీఐసీ ద్వారానే పరీక్షించుకోవాల్సి ఉంటుంది. అన్ని బ్యాంక్‌లకు ఒకే విధమైన బ్లాక్‌చైన్ టెక్నాలజీని వినియోగించాలన్న నిబంధన ఏదీ లేదని, దీనిపై మార్గదర్శకాలను కూడా జారీ చేయలేదని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.

# రాజకీయాల గురించి ఇప్పుడు మాట్లాడను..



**న్యూఢిల్లీ,** : ఎన్నికలకు ఒక నెల రోజులు ముందు మాత్రమే తాను రాజకీయాల గురించి మాట్లాడతానని, ఇప్పుడు మాట్లాడనని కాంగ్రెస్ ఎంపీ (భువనగిరి) కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశం అనంతరం ఆయన ఢిల్లీలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం గం. 12.10 సమయంలో ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని పార్లమెంటులోని ప్రధాని కార్యాలయంలో కలిశారు. సుమారు 20 నిమిషాల పాటు చర్చించారు. ఈ సందర్భంగా ప్రధానితో మూసీ నది ప్రక్షాళన, హైదరాబాద్ %--% విజయవాడ రహదారి విస్తరణ, యాదగిరి గుట్ట వరకు ఎంఎంటీఎస్ విస్తరణ, భువనగిరి కొండపైకి రోప్ వే తదితర అభివృద్ధి పనుల గురించి మాట్లాడినట్టు వెల్లడించారు. అలాగే ప్రధానితో మాట్లాడిన అన్ని విషయాల గురించి తాను చెప్పలేనని, కొంత గోప్యత కూడా పాటించాల్సి ఉంటుందని తెలిపారు.

యూపీఏ హయాంలో జరిగిన బొగ్గు కుంభకోణం నేపథ్యంలో మోదీ ప్రధాని అయ్యాక బొగ్గు గనుల కేటాయింపుల్లో పారదర్శకత తీసుకొచ్చారని, ఈ క్రమంలో జాయింట్ వెంచర్ క్లాజ్ ఒకటని తెలిపారు. అయితే నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో ఈ క్లాజ్‌ను పక్కనపెట్టి, కేసీఆర్ బంధువుకు టెండర్లను అప్పగించేందుకు సింగరేణి సంస్థ చేసిన ప్రయత్నాన్ని తాను బయటపెట్టానని, తన ఫిర్యాదు మేరకు ప్రధాన మంత్రి చర్యలు తీసుకుని కేటాయింపులు జరపకుండా ఆపారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఒక కాంగ్రెస్ ఎంపీగా రూ. 30 వేల కోట్ల విలువైన దేశ సంపదను తాను కాపాడానని అన్నారు. ప్రధానితో భేటీ సందర్భంగా ఈ విషయం మళ్లీ చర్చకొచ్చిందని అన్నారు.

**మూసీ కోసం కేసీఆర్‌ను కూడా కలుస్తాను**

శుక్రవారం ప్రధాన మంత్రిని కలవడం వెనుక ముఖ్య ఉద్దేశం మూసీ నది ప్రక్షాళనే అని కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నదుల్లో మూసీ ఒకటని, ఈ విషయం తాను చెప్పడం లేదని, అంతర్జాతీయ పత్రికల్లో వచ్చిన కథనాలున్నాయని అన్నారు. ఆ కథనాల క్లిప్పింగులను ప్రధాని చూసి ఆశ్చర్యపోయారని అన్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రంలో మూసీ నదిని శుభ్రం చేయలేకపోయారా అని మోదీ ప్రశ్నించారని వెంకటరెడ్డి చెప్పారు. తెలంగాణ బడ్జెట్, ఆర్థిక పరిస్థితి గురించి మీకు తెలియదా.. మీ పార్టీ నేతలే రోజూ విమర్శలు చేస్తుంటారు కదా అని తాను చెప్పానని కోమటిరెడ్డి అన్నారు. గతంలో అహ్మదాబాద్ నగరంలో ప్రవహించే సబర్మతి నది మూసీ తరహాలోనే దుర్గంధభరితంగా ఉండేదని, కానీ మోదీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సబర్మతి రివర్ ఫ్రంట్ పేరుతో నదిని శుభ్రం చేయడమే కాదు, నదీ తీర ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దారని వెంకటరెడ్డి కొనియాడారు. అదే తరహాలో హైదరాబాద్ మూసీ నదిని కూడా శుభ్రం చేయాల్సిన అవసరం ఉందని ప్రధానికి చెప్పారు. హైదరాబాద్ నగరం నుంచి వెలువడే మురుగునీటితో పాటు ఫార్మా కంపెనీలు, ఇతర పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలు ఆ నదిలో కలిసి నది నీటిని అత్యంత హానికారక భారలోహాలు, విష రసాయనాలతో నింపేశారని అన్నారు. ఆ నది నీటితో పండించిన పంటలు, కూరగాయల్నే హైదరాబాద్ సహా పరిసర ప్రాంత ప్రజలు వినియోగిస్తున్నారని, అక్కడి కొబ్బరిచెట్ల బోండాల్లో సైతం కాలుష్యం ఆనవాళ్లు కనిపిస్తున్నాయని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ పరిస్థితుల్లో రూ. 3 వేల కోట్ల ప్యాకేజి ఇచ్చి 'నమామి గంగ' తరహాలో మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రధానిని కోరినట్టు వెల్లడించారు. మూసీ నది కోసం అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావును కూడా కలుస్తానని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ %--% విజయవాడ జాతీయ రహదారి విస్తరణ గురించి కూడా ప్రధాన మంత్రితో చర్చించినట్టు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కాంట్రాక్ట్ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ ఏడాది మార్చిలోనే రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలకు విస్తరించే పనులు మొదలుపెట్టాలని, కానీ వేర్వేరు కారణాలతో ఇప్పటి వరకు మొదలుపెట్టలేదని అన్నారు. నిత్యం రద్దీగా మారిన ఈ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో తక్షణమే రహదారి పనులను విస్తరించాలంటూ ఆదేశాలు జారీ చేయాలని ప్రధానిని కోరినట్టు చెప్పారు. దీంతో పాటు ఎంఎంటీఎస్ సర్వీసులను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని కూడా కోరినట్టు చెప్పారు. అలాగే భువనగిరి కోటకు రోప్ వే నిర్మించాలని, తద్వారా పర్యాటక ఆదాయం పెరుగుతుందని అన్నారు.

**ఏ కమిటీల్లో లేను స్వేచ్ఛగా ఉన్నాను**

పార్టీ మారుతున్నారని వస్తున్న వార్తలపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడేందుకు నిరాకరించారు. తాను ఎన్నికలకు ఒక నెల ముందు మాత్రమే రాజకీయాల గురించి మాట్లాడతానని అన్నారు. అప్పటి వరకు తాను రాజకీయాలు మాట్లాడబోనని తెలిపారు. అయితే పార్టీలో అంతర్గత విషయాల గురించి ప్రశ్నించగా, తానిప్పుడు ఏ కమిటీలో లేనని, స్వేచ్ఛగా ఉన్నానని అన్నారు. ప్రచార కమిటీ ఛైర్మన్ పదవి ఏమైందని ప్రశ్నించగా.. పాత కమిటీలు అన్నీ రద్దయ్యాయని తెలిపారు.

# ఐర్లాండ్ ప్రధానిగా రెండోసారి ఎన్నికైన భారత సంతతి వ్యక్తి



: భారత సంతతికి చెందినవాళ్లు విదేశాల్లో స్థిరపడడమే కాదు అక్కడ రాజకీయాల్లో తమ ముద్ర వేస్తున్నారు. ఈమధ్యే బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ బాధ్యతలు చేపట్టాడు. తాజాగా భారత సంతతికి చెందిన లియో వరాద్కర్ ఐర్లాండ్ ప్రధానిగా ఎన్నికయ్యారు. డిసెంబర్ 17న (శనివారం) ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. 43 ఏళ్ల లియో ఐర్లాండ్ ప్రధానిగా ఎన్నిక కావడం ఇది రెండోసారి. ఫిన్ గేల్ పార్టీకి చెందిన ఈయన 2017 నుంచి 2020 వరకు లియో ఐర్లాండ్ ప్రధానిగా పనిచేశారు. ఐర్లాండ్‌లోని యువ నాయకుల్లో లియో ఒకరు. అంతేకాదు తాను ఒక గే అని ఆయన బహిరంగంగా ప్రకటించారు. కరోనా సమయంలో దేశాన్ని సమర్థంగా నడిపించినందుకు చాలామంది ఆయనకు మద్దతు తెలిపారు. అంతేకాదు 2016లో యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ బయటకు వచ్చిన తర్వాత ఐర్లాండ్‌కు ఆర్థిక కష్టాలు రాకుండా చూశారనే పేరు లియోకు ఉంది.

క్యాథలిక్ మైనార్టీల ప్రభావం ఎక్కువగా ఉండే ఐర్లాండ్‌లో లియో వరాద్కర్ ఒక రాజకీయ శక్తిగా ఎదగడం అనేది గుర్తించదగ్గది. లియో తండ్రి పేరు అశోక్ వరాద్కర్. మహారాష్ట్రలోని వరాద్ గ్రామానికి చెందిన ఆయన ఒక డాక్టర్. బ్రిటన్‌కు 1906లో వలస వచ్చారు. అక్కడ నర్సుగా పనిచేస్తున్న ఐర్లాండ్ యువతిని ఆయన పెళ్లి చేసుకున్నారు. వీళ్లకు లియో జన్మించారు. 2019లో లియో తన తండ్రి స్వగ్రామమైన వరాద్‌కు వచ్చారు.

# హైదరాబాద్‌కు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏమైంది?

## కేంద్రాన్ని నిలదీసిన ఎంపీ నామా



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో బల్క్ డ్రగ్స్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రభుత్వం గతంలో వాగ్దానం చేసిందని, అయితే దీనిపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు కేంద్రాన్ని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహంతో హైదరాబాద్‌లో ఫార్మారంగం వృద్ధి ప్రపంచటంలోనే అత్యుత్తమైన స్థాయికి చేరుకుంటున్నదని ఆయన చెప్పారు. శుక్రవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. బల్క్ డ్రగ్స్ పార్క్ స్థాపన విషయంలో కేంద్రం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. బల్క్ డ్రగ్స్‌పార్క్ ఏర్పాటులో కేంద్రం రెండు నాల్కల ధోరణిని అనుసరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాక్సిన్ల తయారీ కేంద్రంగా హైదరాబాద్ ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని, అయితే చేయూత నివ్వాల్సిన కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు.

కరోనాతో విలవిల్లాడుతుంటే వ్యాక్సిన్ కనుక్కొని ప్రపంచానికి ఉపశమనం కల్పించిన ప్రాంతం హైదరాబాద్ అని ఆయన గుర్తుచేశారు. దేశానికి కావాల్సిన మెడికో ఉత్పత్తులను చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, స్వదేశీ ఉత్పత్తిని పెంచాలని అందుకోసం బల్క్ డ్రగ్స్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామని కేంద్రం అనేకసార్లు ప్రకటించిన విషయాన్ని ఆయన ఉటంకించారు. తెలంగాణకు అన్ని విషయాల మాదిరిగానే బల్క్ డ్రగ్స్ పార్క్ స్థాపనలోనూ వివక్ష చూపిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతకీ తెలంగాణకు ప్రత్యేకించి హైదరాబాద్‌కు బల్క్ డ్రగ్స్ పార్క్‌ను కేంద్రం ఏర్పాటు చేసేది ఉందా? లేదా? అని ఆయన నిలదీశారు. దీనిపై కేంద్రం లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై కేంద్రమంత్రి మన్సుక్ మాండవీయ స్పందించారు. హైదరాబాద్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్, గుజరాత్‌ల్లో బల్క్ డ్రగ్స్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం రూ. 1000 కోట్లు ఖర్చు అవుతాయని అంచనావేశామని కేంద్ర మంత్రి చెప్పారు. తొలి విడుతలో రూ. 300 కోట్లు కేటాయించామని చెప్పారు.

## మీర్పేట్ కార్పొరేషన్ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతము



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

మీర్పేట్ కార్పొరేషన్ లోని 12వ డివిజన్లో అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతము కార్యక్రమంలో భాగంగా తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మేరకు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాము కార్యక్రమం జరిపిన ముఖ్య అతిథిగా

చైర్పర్సన్ 12వ వార్డు కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ రావడం జరిగింది వారి సమక్షంలో శ్రీమంతల కార్యక్రమం ఘనంగా జరిగింది అనంతరం రిజిస్టర్ లు తనిఖీ చేయడం, గ్రోత్ కార్డులను పరిశీలించి వారికి తగు జాగ్రత్తలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 7 నెలల నుండి 3 సంవత్సరాల వరకు బాలామృతం గర్భిణీ స్త్రీలు ఒక పూట సంపూర్ణ భోజనము అంగన్వాడి కేంద్రంలో మాత్రమే తినాలి అని చెప్పడం జరిగింది, %ూ% నుండి 5 స0 లోపు పిల్లలు యొక్క ఎత్తు బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి ఎన్ ఆర్ సి సెంటర్కు పంపించడం జరుగుతుంది తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జ్ఞాన కుమారి అంగన్వాడి టీచర్ సుకన్య కుమారి మరియు కాలనీ గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు పిల్లల తల్లులు స్థానిక మహిళలు పాల్గొన్నారు

## నిరుపేదకి ఆపన్న హస్తంగా నిలిచిన మాజీ కార్పొరేటర్...అనితా దయాకార్ రెడ్డి



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ మాజి కార్పొరేటర్ అనితా దయాకార్ రెడ్డి ఆపన్న హస్తం తెలంగాణ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని ఆధర్శంగా తీసుకొని తాము కూడా ఉద్యమ కారులకి అండగా ఉంటామని ముందుకు వచ్చిన "సరుర్ నగర్ డివిజన్ మాజి కార్పొరేటర్ అనితా దయాకర్ రెడ్డి ఈ రోజు సరూర్నగర్ డివిజన్ కి చెందిన సినియర్ దళిత నాయకురాలు సుధా కుమార్తె వెన్నెల ఎం బి బి ఎస్ లో మెరిట్ సీటు సాధించని సందర్భంగా వారిని అభినందించి అలాగె వారి చదువుల ఫీజు నిమిత్తం కుమారి వెన్నెల కి 25000/- వేల రుపాయల చెక్ ని అందజేసారు అదే విధాంగా ప్రతి సంవత్సరం అనగా 6 సంవత్సరముల ఎంబిబిఎస్ చదువు కు కూడా తమ వొంతు సహాయం గా 25000/- అందిస్తామని తెలియ జెసారు ఈ కార్యక్రమం లో సరుర్ డివిజన్ జెనెరల్ సెక్రటరీ దర్శన్ ముదిరాజ్ సరుర్ నగర్ డివిజన్ ట్రెజరర్ తాటికొండ రాఘవేంద్ర గుప్తా ,వైస్ ప్రెసిడెంట్ కందాటి జంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో..ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ ఆదిత్య నగర్ కాలనీలో శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దశమ 10 వ వార్షిక బ్రహ్మోత్సవాలలలో భాగంగా ఈ రోజు ఉదయం ఆలయంలో నిర్వహించిన కల్యాణోత్సవం వేడుకలకు ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మరియు బి యన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కల్యాణోత్సవం వేడుకలలో పాల్గొన్నారు.ఈ వేడుకలలో అలయ కమిటీ చైర్మన్ టి.మోహన్ రెడ్డి ఫౌండర్ చైర్ పర్సన్ సంతొాషి కుమారి జి కొటేశ్వర గుప్త ఎన్ వి ఆర్ నాగరాజు వి ఎస్ ఎన్ మూర్తి నాదముని రెడ్డి పూజారి కొండలాచార్యులు కొప్పుల వెంకట్ రెడ్డి హరి ప్రసాద్ సరస్వతి ఝాన్సి తదితరులున్నారు .

## హజిపుర యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక.

**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 16.**



కోరుట్ల పట్టణం లోని హజిపుర యూత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక , గౌరవ అధ్యక్షులు గా మిర్జా ముక్రం బిగ్, ఎండి,నాజ్జు,అధ్యక్షులు అబ్దుల్ వాసిద్, ఉపాఅధ్యక్షుడుగ ఎం.డి అజహర్,మిర్జా అర్షద్ బైగ్, జన్రాల్ సెక్రెటరీ ఎం ఎ.హమీద్, జాయింట్ సెక్రెటరీ నయీం ఖాన్, ఎండీ సోహైల్, క్యాషియర్ ఎండీ ఇషక్, గా ఎన్నుకున్నారు. నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తమవంతుగా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులపై సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రులు





**-ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమీక్ష**

**-పెన్షన్లకు ఎక్కడా ఇబ్బంది రాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు**

**-ఢిల్లీలో ఎప్పటికప్పుడు అధికారులుతొ పర్యవేక్షణ**

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అభయ హస్తం వడ్డీ లేని రుణాలు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన వంటి వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులపై రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు హరీష్ రావు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో సమీక్ష చేశారు కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులపై ఢిల్లీలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశాలిచ్చారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు మంజూరు చేసిన ఫ్లడ్ డ్యామేజి మరియు మెయింటెనెన్స్ నిధులు 1867 కోట్ల రూపాయలు పనుల పురోగతి పై చర్చించారు.గ్రామపంచాయతీలకు రావలసిన పెండింగ్ బిల్లుల గురించి చర్చించారు. రాబోయే రెండు ఆర్థిక త్రైమాసికాలకు సంబంధించిన నిధులపై అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. పెన్షన్లు ఇవ్వడంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా ఈ ప్రక్రియ కొనసాగేటట్లు చూడాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి సందీప్ సుల్తానియా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుపై లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ఉచిత పుస్తకాల పంపిణీ

**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 16.**

విద్యార్థులకు స్కిల్స్ ఫర్ ఆడలోసెన్స్ పుస్తకాల పంపిణీ ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగు నందు లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఎండి 321 వారి రూపొందించిన లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ స్కిల్స్ ఫర్ అడోలో సెన్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులను సోషల్ ఎమోషనల్ లెర్నింగ్ కార్యక్రమం ద్వారా భారతదేశంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులందరికీ స్కిల్స్ ఫర్ అడోలాసన్స్ పుస్తకాలను లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వాళ్లు రూపొందించి అట్టి పుస్తకాలను పైడిమడుగు పాఠశాల లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకట రాజం విద్యార్థులందరికీ అందించారు

ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయడానికి కోరుట్ల లైన్స్ క్లబ్ వారు రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు ఎండి ఫసి యుద్దీన్ మరియు ఏ బాలాజీ గంగాధర్ ట్రైనింగ్ పొందారు

అట్టి కార్యక్రమాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమాడుగు నందు విజయవంతంగా నిర్వహించుచున్నారు

రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు అందర్నీ కౌమారదశ ప్రవేశం ,ప్రయాణం, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం, ఆవేశాన్ని సరైన రీతిలో నియంత్రణ ఆరోగ్యకరమైన నిర్ణయాలు తీసుకోవడం ,అదేవిధంగా శరీరంలో జరుగుతున్నటువంటి శరీర మార్పులను ఆందోళన చెందుతున్న విద్యార్థులను నెగిటివ్ థాట్స్ నుండి పాజిటివ్ థాట్స్ గా మార్చే విధంగా శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమని ఇట్టి కార్యక్రమాలను నిర్వహించుచున్నటువంటి ఉపాధ్యాయులను ఎండి ఫసియుద్దీన్ ,బాలాజీ గంగాధర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకటరాజ%శీ% అభినందించారు



ఉపాధ్యాయులందరూ ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుంది

పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల భవిష్యత్తు కై రూపొందించిన పుస్తకాలు ఏర్పాటు చేయడం గొప్ప కార్యక్రమంగా వెంకటరాజం గారు తెలిపారు

పుస్తకంలో సూచించిన విధంగా విద్యార్థులందరినీ కుటుంబం, పాఠశాల, సమాజం లో విద్యార్థులను వారదులుగా తీర్చిదిద్దే ప్రయత్నం పాఠశాలలో జరగడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు

## రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ ప్రగతి విధానాలు బిఆర్ఎస్ వేదికగా దేశం మొత్తం అమలవుతాయి

**భువనగిరి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం పాండు**

**యాదాద్రి వార్త మిర్రర్:**



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఒక గుణాత్మక మార్పు కోసం జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు అని అన్నారు ఆనాడు ఎలాగైతే ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విప్లవత్మక ఉద్యమాన్ని అనుసరించారో అలాగే ఈనాడు దేశ హితం కోసం నూతన రాజకీయ వరవడి కేసీఆర్ మొదలుపెట్టాడని అన్నారు

## హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వెంకటేష్ గౌడ్ నీ పరామర్శించిన



**రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్**

**యాదాద్రి వార్త మిర్రర్:**

మోట కొండూరు మండలం అయితగాని వెంకటేష్ గౌడ్ వృత్తిలో భాగంగా తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు జారిపడి గాయాలపాలై కొత్తపేట్ లోని సాయి సంజీవని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వెంకటేష్ గౌడ్ ని పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ నీ కోరిన బిజెపి నాయకులు సూదగాని హరి శంకర్ గౌడ్

## నీరు పేదలకు అండగా సీఎం సహాయ నిధి



**లబ్ధిదారులకు. చెక్కులు పంపిణీ చేసిన మంత్రి. సింగిరెడ్డి**

వార్త మిర్రర్ పెబ్బేరు....

పెబ్బేరు మండల కేంద్ర%శీ

%ఆరోగ్య నిమిత్తం ఆస్పత్రిలో అయినటువంటి ఖర్చు విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాగా స్పందించి సీఎం సహాయనిది ద్వారా చెక్కులను మంజూరు చెయించి అట్టి చెక్కులను లబ్ధిదారులైన

టి.రంగి .39, 000రూ యమ్.సుజాత 18,500 రూ.కె.భాను ప్రకాష్ 14000.రూ కె.రేణుకా15, 000రూపంపిణీ చేసిన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు.శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారికి. లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈకార్యక్రమంలో మున్సిపల్ కో అప్షన్ యమ్.డి.ముస్తాక్.

తెరాస నాయకులు యమ్.డి.ఖాజా ఆంధ్ర ప్రభ రిపోర్టర్ కె. పరుశరా%శీ%, యమ్.డి.మహబూబ్,రంగా స్వామి తదితరులు ఉన్నారు

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం లోపాల్గొన్న బీర్ల అయిలయ్య

**యాదాద్రి వర్త మిర్రర్:**



బొమ్మల రామవరం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజకు హాజరై ప్రత్యేక పూజలు చేసిన టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల అయిలయ్య మహా పడిపూజ కార్యక్రమానికి గురుస్వాములు అయ్యప్ప స్వాములు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అఖిల భారత రైతు సంఘం కేంద్ర కమిటీ సభ్యులుగా మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు

**జూలకంటి రంగారెడ్డి**
**మిర్యాలగూడ వార్త మిర్రర్**

అఖిల భారత రైతు సంఘం ఆలిండియా మహాసభలు కేరళ రాష్ట్రంలో ఈ నెల 13 నుండి 16వ తారీకు వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి పాల్గొన్నటువంటి 1000 మంది ప్రతినిధుల సభ ఏకగ్రీవంగా జూలకంటి రంగారెడ్డిని కేంద్ర కమిటీకి ఎన్నుకోవడం జరిగింది. వారు ఎన్నిక పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు రవి నాయక్,మల్లు గౌతంరెడ్డి , భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, శశిధర్ రెడ్డి, హాయుబ్ ఖాన్, రెమడాల పరశురాములు, ఎండి అంజాద్, వినోద్ నాయక్, వరలక్ష్మి, తదితరులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కిసాన్ సభకు నూతనంగా కేంద్ర కమిటీకి ఎన్నికైనటువంటి రంగన్న గారు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వంలో అధికారలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను వేగంగా ముందుకు తీసుకొస్తున్నటువంటి ఈ తరుణంలో ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ మహాసభ నిర్వహించుకున్నదని ఈ మహాసభ రైతు వ్యతిరేక విధానాలపై ప్రతిఘటన ఉద్యమాన్ని నిర్వహించడానికి దేశంలో ఉన్నటువంటి రైతులందరికీ చైతన్యవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలను రైతాంగ మూమెంట్లో మమేకం చేయడానికి నిర్ణయం తీసుకున్నదని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా సరే రైతు హక్కులను సాధించడానికి తెలంగాణ రాష్ట్రంలో రైతు ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని వారి పేర్కొన్నారు.



# గాదరి కిషోర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బాల్య మిత్రులు



**బిఆర్ఎస్ నేత రాసముల్ల గణేష్**
**యాదాద్రి వార్త మిర్రర్**

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కిషోర్ కుమార్ నివాసంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి మెమొంటో పూల బోకే అందజేసిన బిఆర్ఎస్ నాయకులు రాసమల్ల గణేష్ కొండూరి భాస్కర్ గుప్తా మమ్మద్ హాజార్ మసాలా యాదయ్య పెద్దగోని రమేష్ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ బాల్య మిత్రులు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపాలిటీ అద్యక్షుడు డాక్టర్ పత్య నాయక్



**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 16**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సపాలిటీపరిధి చింతలపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ కూతురు నూతన పట్టు వస్త్రం కార్యక్రమం లో పాల్గొన్ని చిన్నారిని ఆశీర్వదించిన రంగారెడ్డి జిల్లా విజిలెన్స్ ఎస్సీ ఎస్టీ యాక్ట్ మెంబర్ అమంగల్ మున్సిపాలిటీ బి ఆర్ ఎఫ్ పార్టీ అధ్యక్షులు నేనావత్. పత్య నాయక్, ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ రమేష్ నాయక్, యూత్ అధ్యక్షులు వడ్డే. వెంకటేష్, ఉపాధ్యక్షులు పూసల భాస్కర్, గండికోట మురళి, గణేష్, చెన్నకేశవ, నరేందర్, తదితరులు పాల్గొన్నారు

# నాల్లవారి పల్లి గ్రామంలో పూర్తి ఇండ్ల నిర్మాణం జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్

**ఉప్పల చారి ట్రబుల్స్ ట్రస్ట్**
**మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 16**





రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం నల్లవారిపల్లి గ్రామం లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న 10 పూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన దార్ల చిన్న జంగయ్య, కొత్తపల్లి భాగ్యమ్మ, వారి ఇంటి నిర్మాణం కొరకు ఈ రోజు ఇటుక అందించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పీటీసీ శ్రీ ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలుపుతూ మా కుటుంభం ఉప్పల వెంకటేష్ కి రుణపడి ఉంటాము అని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్లవారిపల్లి గ్రామ యువనాయకులు తెలగమల్ల శ్రీశైల(వంశీ), సురేష్, నాని,అంజయ్య పాల్గొనడం జరిగింది..

# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన కోనేటి ఎల్లయ్య



**చిట్యాల వార్త మిర్రర్:**

చిట్యాల మున్సిపాలిటీ 2వ వార్డులోని సుందరయ్య కాలనీ కి చెందిన గోవింద్, దేవి ల రెండవ వ కూతురు వివాహమునకు ఎస్ సింగల్ విండో కోనేటి. ఎల్లయ్య 5000 రూపాయలు సహాయం అందించారు ఆడబిడ్డ పెళ్లి కి సహాయం తన అదృష్టంగా భావిస్తున్నాను. ఇట్టి కార్యక్రమంలో జయరపు శివ ప్రసాద్, దాసరి నర్సింహా, చింతపెల్లి బిక్షం, ఎం డీ గౌస్,పషీ, అజీమ్,శివ, నాగరాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

# పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలి



**బిజెపి నేత ఉప్పల లింగస్వామి**
**యాదాద్రి వార్త మిర్రర్**

పోలీస్ రిక్రూట్మెంట్ ఫిజికల్ టెస్ట్ లో లాంగ్ జంప్ 4 మీటర్లు పెట్టారని దేశంలో ఎక్కడా ఇలా లేదని. ఉప్పల లింగస్వామి అన్నారు పోలీస్ అభ్యర్థులు మానసిక ఇబ్బంది కి గురవుతున్నారని తెలిపారు ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించి అభ్యర్థులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు

# పులా శంకరయ్య మరణం బాధాకరం ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి



**కడ్తల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 16**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల మండల నాయకులు పూల శంకరయ్య నిన్న సాయంత్రం చనిపోయిన విషయం తెలిసి ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగింది ఎమ్మెల్సీ కాశీరెడ్డి నారాయణ రెడ్డి వెంట మండల నాయకులు భాస్కర రెడ్డి, మాజీ సర్పంచి వేణు, యాదగిరి రెడ్డి, చందోజి, తులసీరాం, జహంగీర్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆది శ్రీనివాస్ ని సన్మానించిన టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు.



**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 16.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయి మొదటి సారి కోరుట్ల కి వచ్చిన. ఆది శ్రీనివాస్ ని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు మర్యాద పూర్వకంగా శాలువతో సన్మానించారు...అనంతరం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణ రావు వివిధ వివాహ వేడుకల్లో హాజర్ అయ్యారు. వీరితో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ .కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం. కోరుట్ల మండలం మాజీ మార్కెట్ కమిటీ చెర్మెన్ సత్యం రావు.కోరుట్ల పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పసుల కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు..

# బాధిత కుటుంబాని పరామర్శించి ఆర్థిక సహాయం ఉప్పల చారి ట్రబుల్స్ ట్రస్ట్



**జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్**
**మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 16**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం నల్లవారిపల్లి గ్రామంలో జెల్ల లక్ష్మయ్య ఇవాళ అనారోగ్యం తో మరణించారు ఈ విషయం తెలగమల్ల వంశీ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఆ కుటుంబానికి 3000 ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో తెలగమల్ల ఎల్లయ్య,వెంకటయ్య,వినోద్,సాయిబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు

# అంబేద్కర్ సంఘం హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్



**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 16.**

కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ సంఘ భవనంలోని హాల్ ను ప్ర కోరుట్ల ఎమ్మెల్యె కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ,మున్సిపల్ చైర్పర్సన్ అన్నం లావణ్య అనిల్ కలిసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# వారానికోసారి ప్రతి మొక్కకు నీరు.. దోమ సర్పంచ్ రాజిరెడ్డి

దోమ... వికారాబాద్ జిల్లా దోమ మండల (గ్రామం) వారానికోసారి ప్రతి మొక్కకు నీటిని ఇవ్వాలని దోమ మండల సర్పంచ్ల సంఘము అధ్యక్షులు కె రాజిరెడ్డి అన్నారు శుక్రవారం వాటర్ డే సందర్భంగా దోమ ౹తిమ్మాయిపల్లి రోడ్లక్కిరువైపులా నాటిన చెట్లకు ఎంపీవో సురేష్ పంచాయతీ కార్యదర్శి చెంద్రశేఖర్ లతో కలిసి నీరు పట్టారు ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది చెట్లకు నీరు పట్టే విషయం వివరించారు వేసవి చివరి వరకు వారానికోసారి క్రమం తప్పకుండ నీరు ను అందించాలని సర్పంచ్ రాజిరెడ్డి సూచనలు చేసారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 16**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధి రాముసుంతల గేట్ డీ ఏం కే గార్డెన్లో కర్కల్ పహాడ్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు యాదయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో అమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, అమనగల్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, పి ఏ సీ ఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ, రాంనుంతల సర్పంచ్ సోనా శ్రీను, అమనగల్ మున్సిపల్ టీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పత్య నాయక్, కౌన్సిలర్ సోనా జైరామ్, పూసల బాస్కర్ మరియు ఆమనగల్, కడ్తాల్ మండలాల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గాదరి కిశోర్ జన్మదిన సందర్భంగా అనాధ ఆశ్రమంలో రేషన్ అందజేత





రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

ఉస్మానియా ఉద్యమకెరటం తుంగతుర్తి ఎమ్మెల్యే డాఎ.గాదరి కిశోర్ కుమార్ జన్మదినం సందర్భంగా అనాధ ఆశ్రమం లో నెల రోజులకు సరిపడ రేషన్ అందచేసిన బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శిర్గమల్ల కిషోర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గాదరి కిశోర్ కుమార్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మునుముందు తెలంగాణ ప్రజలకు తన సేవలు ఎంతో అవసరం ఉందని అన్నారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## దిల్సుఖ్ నగర్ లో వజ్రా భరణాల ప్రదర్శనను ప్రారంభించిన....ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న గౌడ్



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

ఎల్బీనగర్ నియోజకవర్గం

దిల్సుఖ్ నగర్ లోని మలబార్ గోల్డ్ %ఱ% డైమాండ్స్ షోరూం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వజ్రా భరణాల (డైమండ్ షో) ప్రదర్శనను

బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షోరూం డైరెక్టర్ రదీష్ కుమార్ మేనేజర్ శైలేష్ కుమార్ మార్కెటింగ్ మేనేజర్ నాగరాజు మరియు సిబ్బంది కస్టమర్స్ తదితరులు పాల్గొన్నారు

## 57 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కోరుట్ల ఎమ్మెల్యే.



### వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 16.

కోరుట్ల మండలం లోని కల్లూరు గ్రామంలో 57 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి అధ్యక్షులు చీటీ వెంకటరావు ,ఎంపీపీ తోట నారాయణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ ,సర్పంచ్ వనతడుపుల అంజయ్య ,ఎంపీటీసీ చిట్నేని లతా రమేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్ గౌడ్, సూపర్ సర్పంచ్ రాకేష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 47 రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాస్కరరావు



**-మిర్యాలగూడ వార్త మిర్రర్** మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్ నందు గల అయ్యప్ప స్వామి దేవాలయం నందు గత 47 రోజులుగా ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ అద్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ముగింపులో భాగంగా శుక్రవారం ఉదయం అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్లు గారి నివాసంలో నిర్వహించినటువంటి అయ్యప్ప స్వామి కాళీశా పూజ మహెూత్సవంలో గౌరవ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సతి సమేతంగా పాల్గొన్నారు. అనంతరం అయ్యప్పస్వామి ఆలయ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్లు అద్వర్యంలో అయ్యప్ప మహా మండల పూజ నిర్వహించారు ముఖ్య అతిథి గా యువనేత, ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, స్థానిక కౌన్సిలర్లు, ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆన్‌లైన్

**- స్వామివారి దర్శనం మొదలుకొని**
**- బ్రహ్మోత్సవాల టికెట్ల దాకా ఈ-సేవలే**
**- నర్సింహస్వామి భక్తులకు సులభ సేవలు**
**- గుట్టలో అన్ని రకాల సర్వీసులకు**
**మొబైల్ ఫోన్ నుంచే బుకింగ్స్**



యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు సేవలు మరింత సులభతరం అ య్యాయి. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. అన్ని రకాల సేవలకు మొబైల్‌లోనే బుకింగ్స్ చేసుకొనేలా వెసులుబాటు కల్పిస్తున్నారు. భక్తులు సైతం ఈ -సేవలను విరివిగా వినియోగించుకుంటున్నారు. అధికారుల పనితీరుపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**వెబ్‌సైట్‌లో ఈ-సేవలు**

యాదాద్రిలో ఈ-సేవలను కూడా అందుబాటు లో ఉంచారు. %ఋఋఋ.ఞతీఱవఎజూశ్రీవ్.వశ్రీఋఅస్త్రఋఋ. ఝ్రశీజ.ఱఅ% అనే వెబ్‌సైట్‌లో ఈ-సేవలను పొందొచ్చు. ఇందులో నిజాభిషేకం (ఇద్దరికి రూ.800, ఒక్కరికి రూ.400), సహస్రనామార్చన (రూ.300), శ్రీ సు దర్శన నారసింహా మహా హెూమం (రూ.1,250), స్వామి వారి కల్యాణం(రూ.1,500), శయనోత్సవం (రూ.వంద), స్వర్ణపుష్పార్చన (రూ.600), సుప్రభాత దర్శనం (రూ.వంద), దర్బార్ సేవ (రూ.516), అష్టోత్తర ఘటాభిషేకం (రూ.వెయ్యి), శ్రీ సత్యనారాయణ స్వామివ్రతం (రూ.800), స్కూటర్ పూజ (రూ.300), ఆటో పూజ (రూ. 400), కారు పూజ (రూ.500), బస్సు, లారీ, ట్రా క్టర్ పూజ (రూ.వెయ్యి), శాశ్వత నిత్య పూజ (పదేండ్లకు రూ. 10 వేలు), శాశ్వత నిత్య నిజాభిషేకం (పదేండ్లకు రూ.15 వేలు), శాశ్వత నిత్య సహస్ర నామ అర్చన (రూ.15వేలు)గా నిర్ణయించారు. గుట్టలో రాత్రి బసచేసే భక్తుల కోసం ప్రత్యేక గదులు ఉన్నా యి. లక్ష్మీ నిలయం నాన్ ఏసీకి రూ. 560, లక్ష్మీ నిలయం నాన్ ఏసీ డీలక్స్ రూ.వెయ్యిగా నిర్ణయించారు. నృసింహ భవనం నాన్ ఏసీ గదులు రూ. 336కు అందుబాటులో ఉన్నాయి. వైటీడీఏ దివ్య సన్నిధి విల్లాలను కూడా అందుబాటులోకి తెచ్చిం ది. ఇండిపెండెంట్ విల్లాల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పించింది. ఒక్కో విల్లాకు రోజుకు రూ. 3వేలుగా నిర్ణయించారు. ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలకు అనుమతి ఉంది. వీటిని %ఎశీశీఎఱఅస్త్ర.వ్ఋ.ఱఅ% వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చు.

**తిరుమల తరహాలో బ్రేక్ దర్శనం టికెట్లు**

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యా దాద్రి అధికారులు కూడా ఇటీవల బ్రేక్ దర్శనం టికెట్లను తీసుకొచ్చారు. ఒక్కో టికెట్ ధర రూ. 300గా నిర్ణయించారు. వీఐపీ దర్శనం టికెట్లను ఆన్‌లైన్‌లో పొందొచ్చు. వీఐపీ దర్శనం టికెట్ ధర రూ.150గా నిర్ణయించారు. ఆలయంలో జరిపే వివిధ కార్యక్రమాలకు వితరణ చేసేవారికి ఈ-డొనేషన్ సదుపాయం కల్పించారు. దీన్ని ఈ-హుండీ అని పిలుస్తున్నారు. విమాన గోపురం తాపడానికి ఆన్‌లైన్‌లో వితరణ చేయొచ్చు. స్వామి వారి వా ర్షిక బ్రహ్మోత్సవాల్లో తిరు కల్యాణ మహెూత్సవం-2023 టికెట్లను కూడా అందుబాటులో ఉంచారు. దీని ధర రూ.3 వేలుగా నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో ఈ టికెట్లను ముందుగానే బుక్ చేసుకోవచ్చు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28న తిరుకల్యాణం జరుగనుంది. ఈ టికెట్‌పై 500 గ్రాముల అభిషేకం లడ్డూ, రెండు వడలు, ఉత్తరీయం, కనుమును స్వామివారి శేషవస్త్రంగా బహూకరించనున్నారు.

**బుకింగ్స్‌కు ఇవి తప్పనిసరి..**

ఆన్‌లైన్ బుకింగ్ సమయంలో పేరు, పూజ వివరాలు, గోత్రం, మొబైల్ నంబర్, మెయిల్ ఐడీ, తేదీ, వెల, ఎన్ని టికెట్లు, చిరునామా తప్పకుండా నింపాల్సి ఉంటుంది. ఆప్షనల్‌గా నక్షత్రం, రాశి, ఆధార్ నంబర్, వయసు, ఆలయ సందర్శన వేళల వివరాలు తెలుపాల్సి ఉంటుంది. ఒక వ్యక్తి ఒకసారి మాత్రమే టికెట్ బుక్ చేసుకునేలా పరిమితి విధించారు. ట్రాన్సాక్షన్ ఐడీ లేదా మొబల్ నంబర్ ద్వారా సేవా రిపోర్టులను ప్రింట్ కూడా తీసుకునే వెసులుబాటు ఉంది.

# ప్రకృతి పచ్చగా ఉంటే జీవితం నిండుగా ఉంటది





**పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటిన - ఎమ్మెల్యే శ్రీ డా.గాదరి కిశోర్ కుమార్**

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

తన పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టి కర్త హరిత ప్రేమికుడు రాజ్యసభ సభ్యులు గౌ.శ్రీ జోగినపల్లి సంతోష్ కుమార్ శు భాకాంక్షలు తెలిపారు దానికి బదులుగా తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ డా.గాదరి కిశోర్ కుమార్ గారు హైదరాబాద్ పట్టణంలోని తన నివాసంలో మొక్క నాటి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషం ఉందన్నారు. ఇది పర్యావరణ పరిరక్షణకు ఒక నిజమైన చాలెంజ్ అని అన్నారు. మొక్కలు నాటడం పెంచడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వల్ల నేలతల్లికి అలాగే మానవ సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మనమందరం ఆరోగ్యకరంగా ఉండాలంటే మొక్కలు నాటడం చాలా అవసరమన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు పెంచే బాధ్యత తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# రైతులకు రుణమాఫీ ఆవిష్కరణ అందుబాటులో ఉందని పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా

**అమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 16 రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధి రైతులకు శుభవార్త**



ఆమనగల్లు, కడ్తాల్ మండలాల రైతులకు డీసీసీబీ డైరెక్టర్, పాక్స్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా శుభవార్త తెలిపారు.రైతు సంక్షేమ రాష్ట్రంలో రైతుల శ్రేయస్సు కోసం ఆమనగల్లు, కడ్తాల్ పిఎసిఎస్ పరిధిలో ఏకకాల రుణ పరిష్కార పథకము అందుబాటులో ఉందని, రైతులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని శుక్రవారం పాక్స్ సమావేశ మందిరంలో పాక్స్ వైస్ చైర్మన్ దోనాధుల సత్యం, డైరెక్టర్ల తో కలిసి మాట్లాడారు.పాత బకాయిలు ఉన్న రైతులకు 50శాతం మాఫీకి అవకాశం ఉందన్నారు.ఓటీఎస్ పద్దతిలో రైతులకు దీర్ఘకాలిక వాయిదా రుణాలపై 50 శాతము వరకు వడ్డీ రాయితీ ఇవ్వబడునని, నూతన పంటలకు రుణాలు ఇవ్వబడునని తెలిపారు.రైతులకు కావలసిన పంట ఋణాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జోగు వీరయ్య, సీఈవో దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్: మండల కేంద్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను **1995-96** బ్యాచ్ బాల్య మిత్రులు ఘనంగా నిర్వహించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, మిత్రులు రేవనపల్లి యాదగిరి, మందుగుల శ్రీనివాస్, ఆర్ బి రాములు, చిలువేరు యాదయ్య, బాలగోని బాలరాజు, చిలువేరు జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## లారీ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం.



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్

మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలోని శ్రీ మంజునాథ లారీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, తంగడపల్లి గ్రామ లారీ ఓనర్ కం డ్రైవర్ పందుల శ్రీనివాస్ గౌడ్ గత నెల గండెపోటుతో చనిపోవడంతో తన కుటుంబానికి అల్లందేవిచెరువు గ్రామ యూనియన్ తరపున 16000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేసి సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు సుర్వి రవి, ఉపాధ్యక్షుడు సుర్వి హనుమంతు, యూనియన్ సభ్యులు సుర్వి వెంకటేష్, సుర్వి శ్రీనివాస్, గుండు సుధాకర్, అంతటి శేఖర్ ఏర్పుల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

## గాదరి కిషోర్ జన్మదిన వేడుకల్లో విద్యాసాగర్, సమరసింహారెడ్డి



యాదాద్రి, వార్త మిర్రర్

తుంగతుర్తి శాసనసభ్యుడు గాదరి కిషోర్ జన్మదిన వేడుకల్లో టిఆర్ఎస్ నాయకులు శివరాత్రి విద్యాసాగర్, మునగాల సమరసింహారెడ్డిలు పాల్గొన్నారు. గాదరి కిషోర్ కు పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివరాత్రి విద్యాసాగర్, మునగాల సమరసింహారెడ్డిలు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్న గాదరి కిషోర్ కుమార్ ప్రజా జీవితంలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**జిడిపల్లి గ్రామంలో పర్యటన ఎమ్మెల్యే**

**కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 16**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామ మాజీ సర్పంచ్ రాకేష్ నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తర్వాత కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని పరామర్శించిన అనంతరం కల్వకుర్తి మండలం జిడిపల్లి గ్రామంలో పర్యటించిన తర్వాత సర్పంచ్ కృష్ణయ్య తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించటం జరిగినది

## మిర్యాలగూడ పట్టణ ప్రజలు మిషన్ భగీరథ నీటిని సద్వినియోగం చేసుకోవాలి



మిర్యాలగూడ వార్త మిర్రర్

మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డు వార్డులోని ప్రజలు మిషన్ భగీరథ మంచినీటిని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు అన్నారు 30 లక్షల మున్సిపాలిటీ నిధులతో మున్సిపాలిటీ, మిషన్ భగీరథ మంచి నీటి కుళాయిలకు అమర్చబోతున్న నల్లాలను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తో కలిసి శుక్రవారం శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కుళాయిలకు నల్లాలు లేకపోవడం ద్వారా మంచినీరు వృధాగా పోయేవి అని నల్లాలు ఏర్పాటు చేసిన తరవాత నీటి వృధాను అరికట్టవచ్చని ప్రతి నీటి బొట్టు ఎంతో విలువ అయినది అని నీటి వృధాను అరికట్టడం మన అందరి బాధ్యత అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, స్థానిక కౌన్సిలర్లు కుర్ర చైతన్య, షైక్ జావీద్, మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్, మున్సిపల్ డి ఈ సాయిలక్ష్మి, వార్డ్ అధ్యక్షులు ఎన్, రవి కుమార్, పోగుల నవీన్, నాగుల్ మీరా, ఆలేటి వెంకన్న, కామాజి వెంకటేశ్వర్లు, సైదులు, తిరుపతమ్మ, సయ్యద్ జానీ పాషా, మౌజం అలీ, హబీబ్, ఖలీల్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ రిక్రూట్మెంట్ ఈవెంట్స్ లో అభ్యర్థులకు న్యాయం చేయాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్



పోలీసు ఉద్యోగాలకు జరిగే ఫిజికల్ ఈవెంట్స్ లో గత నిబంధనలను సడలించడంతో అనేకమంది అభ్యర్థులు అర్హత ప్రమాణాలు సాధించలేక అర్హతను కోల్పోతూ, తీవ్ర మనోవేదన చెందుతున్నారని కావున విషయాన్ని పరిశీలించాలని పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ కు బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిజిపి కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో పోలీసు నియమాలకు జరిగిన ఫిజికల్ ఈవెంట్లో లాంగ్ జంప్ విభాగంలో మూడు మీటర్ల 80 సెంటీమీటర్లు ఉంటే ఇప్పుడు జరిగే ఎంపికలు నాలుగు మీటర్లకు షాట్ పుట్ లో 5.60 ఉంటే 6 మీటర్లకు పెంచారని దేశంలో పోలీస్ రిక్రూట్మెంట్కు జరిగే ఎంపికల్లో ఇలాంటి నియమాలు ఎక్కడా లేవని కావున పాత ప్రమాణాల ప్రకారం ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని, అందుకు ప్రభుత్వం చర్య తీసుకోవాలని అన్నారు.

## పెంచిన కూలి రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలి

### ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాస్

చౌటుప్పల్ వార్త మిర్రర్ :




పెంచిన కూలిరేట్ల జీవోను అమలు చేయాలని, బోనస్ లు కనీస వేతనం పెంపు చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా చేపట్టిన నిరవధిక సమ్మె 3వ రోజుకు చేరింది.

శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదురుగా నిర్వహించిన నిరవధిక సమ్మె కార్యక్రమానికి తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ సివిల్ సప్లై కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన రేట్ల ఒప్పంద జీవోని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ చిత్తశుద్ధితో హమాలి కార్మికుల జీతాలని పెంచాలని డిమాండ్ చేశారు. హమాలీలకు బోనస్ 10 వేలు చేయాలని, నిత్యావసర వస్తువులను పంపిణి చేసే పథకాన్ని కొనసాగించాలని అన్నారు.

. ఈ కార్యక్రమంలో పగిళ్ల మోహన్ రెడ్డి, టంగుటూరి రాములు, ఎం. ఏ. రెహమాన్, ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు పాపగల శంకరయ్య, బోదుల లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, మహేష్, ఈశ్వర్, సంజీవ, యాదయ్య, స్వామి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పీవీకే రెడ్డి సైనిక్ శిక్షణ ద్వారా మహిళా ఎస్సై కానిస్టేబులకు ప్రోత్సాహం




రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

మహేశ్వరం నియోజవర్గం బడంపేట్ లో
బిజెపి ఇన్చార్జ్ పందెల శ్రీరాములు యాదవ్
ఆఫీస్ దగ్గర పీవీకే రెడ్డి సైనిక్ శిక్షణ ద్వారా మహిళా ఎస్సై కానిస్టేబుల్ 30 మంది శిక్షణ తీసుకుంటే 27 మంది పాస్ అవడం జరిగింది అది తెలుసుకుని బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మహిళలకు అందరికీ సన్మానం చేసి ప్రోత్సహించడం జరిగింది. అదేవిధంగా రిటర్న్ ఎగ్జామ్లో కూడా పాస్ అయ్యి జాబు తెచ్చుకోవాలని కోరడం జరిగింది..

## బాల్యవివాహాలను అరికట్టాలి: ఉయ్యాల సత్తయ్య గౌడ్



చిట్యాల వార్త మిర్రర్:

బాల్య వివాహాలనురూపుమాపాలని ఎలికట్టే గ్రామ సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య అన్నారు. చిట్యాల మండలం ఎలికట్టే గ్రామంలో సర్పంచ్ సత్తయ్య ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను, బడి మానేసిన పిల్లలను తిరిగి బడికి పంపాలని,

గ్రామంలో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని బాలల పరిరక్షణ కమిటీకి సూచించారు. 18సం నిండని ఆడపిల్లల కు చేసే బాల్యవివాహాలను అరికట్టే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గ్రామంలో బాలలకు కొత్తగా వచ్చే ఇబ్బందులు, ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించాలి. ఆడపిల్లపై వివక్ష చూపరాదని అన్ని రంగాల్లో ఆడపిల్లలు ముందంజలో ఉంటున్నారని సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని అలాంటి వాటిపై కమిటీ దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొలనుకొండ దశరథ, పంచాయతీ కార్యదర్శి బోయ ప్రసన్న దేవి, వార్డు మెంబర్ సైదులు, జడ్పీ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, వెంకట్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు యు. మంగమ్మ, ఎం. సరిత, ఆశా వర్కర్లు విజయ, కవిత, గ్రామ ప్రజలు జహంగీర్ నాగరాజు వెంకటయ్య, కిషోర బాలికలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్ర ప్రతిభ పరీక్ష

చిట్యాల వార్తా మిర్రర్:

గణిత శాస్త్ర మేధావిశ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో గణిత శాస్త్ర ప్రతిభ పరీక్ష చిట్యాల పట్టణంలోని జడ్. పి. హెచ్. ఎస్ పాఠశాల ఆవరణలో ఉదయం 11 గంటలకు నిర్వహించబడుతుంది. మండలంలోని ప్రతి జిల్లా పరిషత్ పాఠశాల నుండి తెలుగు , ఇంగ్లీష్ మీడియం ఇద్దరు విద్యార్థులు చొప్పున హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆదేశాల మేరకు మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాస్థాయి పరీక్షకు పంపించబడతారు. కావున మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పరీక్షకు హాజరయ్యేందుకు కృషి చేయగలరని టి ఎంఎఫ్ జిల్లా శాఖ తరపున డి స్వామి ,రాంభూపాల్ ప్రకటనలో తెలిపారు.

## ఇంటింటా కుటీర పరిశ్రమలు స్థాపించాలి



**-స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ సాయి లక్ష్మి**

**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్**

శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ కుటీర పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ పి ఎస్ ఎస్ ఆర్ సాయి లక్ష్మి సూచించారు. సంస్థాన్ నారాయణపురంలో సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ శిక్షణా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. భారతదేశం ఆత్మ గ్రామాల్లోనే ఉన్నదని మహాత్మా గాంధీ చెప్పిన విషయాన్ని సాయి లక్ష్మి గుర్తు చేశారు. గ్రామీణ చేతివృత్తులను ఆధునిక కాలానికి అనుగుణంగా తీర్చిదిద్దుకునేలా తమ సంస్థ శిక్షణ ఇస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో 38 గ్రామాల్లో శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వాటిలో వివిధ వృత్తుల్లో నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నామని వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పాటై గ్రామాల్లోని వనరులను వినియోగించుకుని కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు. శిక్షణ పొందే వారికి క్రమశిక్షణ, వినూత్న ఆలోచనలు, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉండాలన్నారు. ఐకెపి ఎపిఎం యాదయ్య మాట్లాడుతూ, శిక్షణ పూర్తి చేసుకున్న వారు సంఘాలు ఏర్పాటు చేసుకుంటే స్వయం ఉపాధి కోసం బ్యాంకులు, స్త్రీ నిధి, మండల సమాఖ్య ద్వారా ఆర్థిక సహాయం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం శిక్షకురాలు వినోద, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



**అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరికలు**
**కాంగ్రెస్ పార్టీ కి భారీ షాక్**
**ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటం**
**గులాబీ జెండాయే అందరికి అండ**
**సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష**
**హుజూర్ నగర్ నియోజకవర్గంలో**
**బి ఆర్ఎస్ అభివృద్ధికి ఆగని వలసలు**

హుజూర్ నగర్ డిసెంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి
గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక

వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన
హుజూర్ నగర్
శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి

గులాబీ జెండాయే అందరికి అండ అని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే మనందరికీ శ్రీరామ రక్ష అని ప్రజలంతా నమ్ముతున్నారని
హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గరిడేపల్లి మండలం మంగాపురం, మంగాపురం తండా కు చెందిన 20 కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన
ఎమ్మెల్యే శానంపూడి సైది రెడ్డి
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.
హుజూర్ నగర్ నియోజకవర్గం తో పాటు రాష్ట్రం లో గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుంచి ఆగకుండా వలసలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం శ్రీ కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తెరాస పార్టీలో చేరడం జరిగిందని, కొత్త పాత తేడా లేకుండా అందర్నీ సమానంగా చూసే పార్టీ ఒక్క తెరాస పార్టీ నే అని అన్నారు.అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని తెరాస పార్టీలో కేసీఆర్ గారి నాయకత్వంలో అందరూ పని చెయ్యాలని తెరాస పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడొద్దని అందరు పార్టీ కోసం కలిసికట్టుగా పని చెయ్యాలని కోరారు.పార్టీ లో చేరిన వారు కత్తి సైదులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, కత్తి రామకృష్ణ మాజీ వార్డ్ మెంబర్, కత్తి వెంకటయ్య మాజీ వార్డ్ మెంబర్, కత్తి నరేష్ గ్రామ కాంగ్రెస్ కార్యదర్శి, మచ్చ కాశయ్య కత్తి అశోక్ ధరావత్ నాగరాజు ఎస్టీ సెల్ నాయకులు, కత్తి ఇంద్రయ్య, కత్తి సైదులు మాజీ వార్డ్ మెంబర్, 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరినారు... ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ పెర మల్లీశ్వరి వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లావుల నాగరాజు, గ్రామ ఉపసర్పంచ్ జగ్గు, గ్రామ నాయకులు భాష దరవత్, సక్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోడి సైదులు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్పపడిపూజలో మహేశ్వరం బిజెపి ఇంచార్జ్...అందెల శ్రీరాములు యాదవ్



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**
మహేశ్వరంనియోజకవర్గం హర్షగూడ, గంగారం తండా అడ్డాకల్ లో జరిగిన అయ్యప్పపడిపూజలో మహేశ్వరం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్
పాల్గొన్నారు ఈకార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బీజేపీ బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన పి డి ఎస్ యు ఆర్ డి ఓ కార్యాలయం ముట్టడి

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**




రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు చేవెళ్ల లోని ఆర్డీవో కార్యాలయన్నీ ముట్టడించి ఆర్డీఓ వేణుమాధవ్ కి విద్యారంగా సమస్యలను మరియు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ అదేవిధంగా పెంచిన ఇంజనీరింగ్ 'లా' కళాశాలల ఫీజులను కూడా రద్దు చేయాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని వెంటనే ప్రారంభించాలని సంక్షేమ హాస్టల్ లో విద్యార్థుల సంఖ్యా కనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని గురుకుల హాస్టల్ లోని మౌలిక వసతులను కల్పించాలని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలి అని తదితర విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి శ్రీనివాస్ రాజేష్ మరియు పి డి ఎస్ యు చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు కొజ్జంకి జైపాల్ ఉపాధ్యక్షుడు సురేష్ రమాకాంత్ వేణు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ మద్యం విక్రయాల్లో ఎక్సైజ్ అధికారుల పాత్ర ఉందా?






**- మండల కేంద్రంలోని ఎస్ వి వైన్స్ సీజ్.**
**- నకిలీ మద్యం విక్రయిస్తుందనే సీజ్ చేసినట్లు ఆరోపణలు.**
**- వివరాలు వెల్లడించని ఎక్సైజ్ అధికారులు.**

**సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్**
మండల కేంద్రంలోని ఎస్ వి వైన్స్ ను రామన్నపేట ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. వైన్స్ ను సీజ్ చేయడానికి గల కారణాలు ఏమిటో ఎక్సైజ్ అధికారులు చెప్పడం లేదు. నకిలీ మద్యం విక్రయిస్తున్నందునే వైన్స్ ను సీజ్ చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. గత రెండు రోజుల కిందట హైదరాబాదు నగర శివారు లో స్పెషల్ పార్టీ తనిఖీలలో నకిలీ మద్యం లభ్యమైన సంగతి పాఠకులకు విధితమే. నకిలీ మద్యం అమ్ముతున్న వారిని విచారించి చౌటుప్పల్ మండలం డీ నాగారం గ్రామంలోనీ బడా మద్యం వ్యాపారికి చెందిన భారీ ఎత్తున నకిలీ మద్యంను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వైన్స్ యజమాని మండల కేంద్రంలో మద్యం దుకాణం నిర్వహిస్తుండడంతో శుక్రవారం రామన్నపేట ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి వైన్స్ ను చేశారు. ఎందుకు సీజ్ చేశారు వంటి వివరాలు వెల్లడించడంలో సంబంధిత ఎక్సైజ్ అధికారులు రహస్యాన్ని ప్రదర్శించారు. పలుమార్లు విలేకరులు ఫోన్లు చేసిన తీయని వైనం కనబడింది. వీరి ప్రవర్తనాన్ని బట్టి నకిలీ మద్య



విక్రయాల్లో ఎక్సైజ్ అధికారుల పాత్ర ఉన్నట్లు ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కి భారీ షాక్

**ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటం**
**అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ లో చేరికలు**
**గులాబీ జెండాయే అందరికి అండ**
**బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు**
**సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష**



**హుజూర్ నగర్ డిసెంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి**
హుజూర్ నగర్ నియోజకవర్గంలో
బి ఆర్ఎస్ అభివృద్ధికి ఆగని వలసలు
మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన 200 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక
వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి
గులాబీ జెండాయే అందరికి అండ అని, ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ నాయకత్వమే మనందరికీ శ్రీరామ రక్ష అని ప్రజలంతా నమ్ముతున్నారని
హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన 200 యాదవ కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శానంపూడి సైది రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గం తో పాటు రాష్ట్రం లో గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుంచి ఆగకుండా వలసలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం శ్రీ కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తెరాస పార్టీలో చేరడం జరిగిందని, కొత్త పాత తేడా లేకుండా అందర్నీ సమానంగా చూసే పార్టీ ఒక్క తెరాస పార్టీ నే అని అన్నారు.అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని తెరాస పార్టీలో కేసీఆర్ నాయకత్వంలో అందరూ పని చెయ్యాలని తెరాస పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడొద్దని అందరు పార్టీ కోసం కలిసికట్టుగా పని చెయ్యాలని కోరారు.టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు రూపురేఖలు మారిపోయాయని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు.
హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. పార్టీలో చేరినవారు మాజీ ఎంపీటీసీ జనీగా సైదులు,మాజీ వార్డు జనిగా వెంకటేశ్వర్లు,మాజీ వార్డు శ్రీనివాస్ రావు,బుర్ర శంకర్,మెర్రీమేకల బసవయ్య, బుర్ర రాజ. వీర నాగరాజు,కొమ్మ రాము,సుంకరబోయిన శివ,చింతల కృష్ణ,జనిగ శంకర్,పచ్చిపాలు శ్రీను,మొదల శివ, జానిగ గురుస్వామి,సంపత్ గురవయ్య, దొడ్డి వెంకన్న, జనీగ రాము, జానిగ శంబయ్య,మొదాల శంబయ్య,అవుల రామకృష్ణ,లింగయ్య, తదితరులు 200 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరారు

# సమీకృత(వెజ్ నాన్ వెజ్) మార్కెట్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

**దేవరకొండ డిసెంబర్ 16 వార్త మిర్రర్ :**




దేవరకొండ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల ఆవరణలో సమీకృత(వెజ్%ఞ%నాన్ వెజ్) మార్కెట్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలి సంతకాల సేకరణలి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల ఆవరణలో సమీకృత(వెజ్%ఞ%నాన్ వెజ్) మార్కెటు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని కోరుతూ శు క్రవారం నాడు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) లో సంతకాల సేకరణ చేయడం జరిగింది అనంతరం ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబంధించిన మార్కెట్ యార్డ్ కాంప్లెక్స్ లో నిర్మాణానికి సన్నహాలు జరుగుతున్నాయని ఈ నిర్మాణం జరిగితే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఇప్పటికే కొంతమేరకు గ్రంథాలయం అదేవిధంగా సగం స్థలం కేటాయించి ఇప్పటికే పేద విద్యార్థులకు కొంత నష్టం జరిగినప్పటికీ మిగిలి ఉన్న కళాశాల క్రీడా ప్రాంగణం సంబంధించినటువంటి స్థలంలో పూర్తిగా వాణిజ్యపరమైన కేంద్రాల నిర్వహించుకోవడం కోసం ఎవరైతే అధికారులు వివరిస్తున్నారు వారు ఎమ్మటే విరమించుకోవాలని వారు అన్నారు రానున్న రోజులలో విద్యార్థులతో కలిసి రిలే నిరాహార దీక్షలు చేపడతామని కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘం నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు బుడిగ వెంకటేశ్ కుమార్ శివ కోటేష్ వంశీ గణేష్ పాల్గొన్నారు...

# ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి రేపటి తరానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్ నగర్ డిసెంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రతి ఒక్కరూ క్రీడలలో రాణించాలి అని హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మేళ్లచెరువు మండల కేంద్రంలో శ్యామ్ మెమోరియల్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని ఆయన అన్నారు.రేపటి తరానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయి అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి అని ఆయన అన్నారు.క్రీడాకారులకు, కళాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అలాగే క్రీడలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే రోడ్డు ప్రమాదంలో చనిపోయిన శ్యామను గుర్తు చేసుకుంటూ వారి స్నేహితులు నిర్వహిస్తున్న టోర్నమెంట్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, అందరూ మంచిగా జరుపుకొని క్రిస్మస్ పండగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్ రెడ్డి బి ఎస్ ఆర్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 19, 20, 21 తేదీల్లో బీసీల ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీలు విజయవంతం చేయాలి

దేవరకొండ డిసెంబర్ 16 వార్త మిర్రర్ :::::

బీసీల జనాభా దామాషా ప్ర కారం విద్య, ఉద్యోగ, చట్టసభల్లో రిజ ర్వేషన్లు కల్పించాలని. బీసీ పొలిటికల్ యువజన జేఏసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో బీసీ సంఘం కార్యాలయంలో స్థానిక రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు బీసీ జనగణన చేపట్టలేదని, బీసీ గ ణన లేకపోవడంతో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లతో పాటు అనేక హక్కులను కూడా కోల్పో తున్నామని, గతంలో బీజేపీ హామీ ఇచ్చిన విధంగా బీసీ గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశంలో బీసీ లు ఎదుర్కొంటున్న సమస్యలపై బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20, 21 తేదీల్లో చేపట్టిన బీసీల ఛలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బీసీ పొలిటికల్ విద్యార్థి జేఏసీ దేవరకొండ నియోజకవర్గం నాయకులు సురకారపు సత్యం మహేష్ యాదవ్ సురేష్ వెంకటేష్ అంజి బాలకృష్ణ రిత్విక్ మహేష్ రమేష్ రవి తదితరులు పాల్గొన్నారు....



# సివిల్ సప్లై హమాలి కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలి

## ఏఐటీయూసి డివిజన్ కోశాధికారి జూలూరి వెంకట్రాములు

దేవరకొండ డిసెంబర్ 16 వార్త మిర్రర్

సివిల్ సప్లై హమాలి కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసి డివిజన్ కోశాధికారి జూలూరి వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఏఐటియుసి సివిల్ సప్లైస్ కార్పొరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దేవరకొండ సివిల్ పై గోడౌన్ ముందు 3వ రోజు సమ్మెకు మద్దతు తెలియజేసి ఆయన మాట్లాడారు. సివిల్ సప్లై కార్పొరేషన్ కార్మికుల వేతన ఒప్పందం డిసెంబర్ 2021 తో ముగిసిన జనవరి ఒకటో తేదీ నుండి నూతన ఒప్పందం అమల్లోకి రావలసి ఉన్న నేటికీ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. సివిల్ సప్లై హమాలి కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి మండల కార్యదర్శి అలమోని మల్లయ్య, సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు ఎల్లయ్య, అంజి, గణేశ్, మహేష్, శ్రీను, రమేష్, శివ, అనిల్, వెంకటేశ్, నగేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు....



## బాల్య మిత్రుని కుమారుడి

# వివాహ వేడుకలలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ సైదా

వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా డిసెంబర్ 16

హుజూర్ నగర్ పట్టణంలో సుతారి మేస్త్రి పల్లపు రామకృష్ణ కుమారుడితో బుచ్చయ్య మేస్త్రి కుమార్తెకు శుక్రవారం కౌటిన్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన బాల్య మిత్రుని కుమారుని వివాహ వేడుకలలో

భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ సైదా సంఘం గౌరవ అధ్యక్షుడు బంకా శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు మన్యం సైదులు కోశాధికారి ఏలీయా మేస్త్రి సహాయ కార్యదర్శి అయితగాని నర్సిరావు పిట్టల రమేష్ పెయింటర్ నాయుడు, నాగుల్ మీరా ఉపతల గోవింద్ లతో కలిసి



నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# దేవరకొండ ప్రభుత్వ జూనియర్ బాలుర సమీకృత(వెజ్%ం%నాన్ వెజ్) మార్కెటు ఏర్పాటును ఉపసంహరించుకోవాలి - ఏఐఎస్ఎఫ్

దేవరకొండ డిసెంబర్ 16 వార్త మిర్రర్ :::

దేవరకొండ ప్రభుత్వ జూనియర్ బాలుర కాలేజ్ ఆవరణలో సమీకృత(వెజ్%ం%నాన్ వెజ్) మార్కెటు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని శుక్రవారం నాడు ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ.... దేవరకొండ ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల ఆవరణలో సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటును వెంటనే విరమించుకోవాలని కళాశాలలో మార్కెట్ యార్డ్ నిర్మించడం వలన అక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆటస్థలం కోల్పోయే ప్రమాదం ఉందని మార్కెట్ యార్డ్ వలన విద్యకు ఆటంకం ఏర్పడుతుందని కళాశాల గ్రౌండ్లో పట్టణవాసులు మరియు అనేకమంది విద్యార్థులు పోటీ పరీక్షలకు పోటీపడే విద్యార్థులు అనేకమంది వ్యాయామశాలగా ఉపయోగపడుతుందని కళాశాల ఆవరణలో మార్కెట్ యార్డు అనుమతులు ఇవ్వడం దారుణమని గతంలో అనేకసార్లు కళాశాల గ్రౌండ్లో మార్కెట్ యార్డ్ ఆడిటోరియం ఏర్పాటు చేయడానికి అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులుగా గతంలో అడ్డుకున్న చరిత్ర ఉందని వెంటనే ఈ యొక్క మార్కెట్ ఆలోచనలు విరమించుకోవాలని లేని పక్షంలో మరల ఆందోళనలు ఉద్ధృతం చేసి విరమించుకునేంతవరకు వెనక్కి తగ్గమని వారు ప్రభుత్వన్నీ హెచ్చరించారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమీకృత వ్యవసాయ మార్కెట్ ఆలోచనను విరమించుకోవాలని వేరే ప్రాంతంలోకి మార్చాలని భవిష్యత్తులో కూడా కళాశాల ఆవరణలో ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వద్దని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాత్లవత్ రామ్ నరేష్, ఎం సతీష్, ఎన్ నరేష్,ఎస్ డి జమీర్ తదితరులు పాల్గొన్నారు...

# మార్కెట్ యార్డ్ కట్టడాలు నిర్మించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు :::

## ఏ బివిపి



దేవరకొండ డిసెంబర్ 16 వార్త మిర్రర్ :::

దేవరకొండ ప్రభుత్వ కళాశాల సంబందించిన స్థలంలో మార్కెట్ యార్డ్ ని విరమించుకోవాలని ఏబీవిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపీచంద్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా దత్త తీసుకుంటున్నట్టు కేసీఆర్ అన్నారు .. ఈ పద్ధతిలో దత్తత తీసుకోవడం కళాశాలలో ఉన్నటువంటి స్థలంలో ఆటలాడవకోడానికి వీలు లేకుండా,అందులోనే మీరు మార్కెట్ యార్డ్ కట్టడాలు నిర్మించి విద్యార్థుల జీవితాలతో ఆటాడుకున్ టునారని వాపోయారు ...కళాశాల విద్యార్థులు చాలా ఇబ్బందికరమైనటువంటి వాతావరణం కళాశాలలో చదువుతున్న సార్లు ఒకసారి కూరగాయల మార్కెట్,చాపల మార్కెట్ అని అన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల ప్రాంగణంలో కూరగాయల మార్కెట్ చేపల మార్కెట్ ఏర్పాటు చేస్తుంది దీన్ని ఎంతవరకు న్యాయమని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపీచంద్ ప్రశ్నస్తునాడు మార్కెట్ ప్లాన్ చేస్తే విరమించుకోలేదంటే ఏబీవీపీ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తాది డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో నగర జాయింట్ సెక్రెటరీ రాకేష్ సోషల్ మీడియా అంకుర్రి శ్రీకాంత్ రాము కార్యక్రమంలో పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ ను బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

## నేనవత్ బాలు నాయక్



దేవరకొండ డిసెంబర్ 16 వార్త మిర్రర్

ఇటీవల టిపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ కి, యూవజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొర్ర రాంసింగ్ నాయక్ లను శుక్రవారం యూవజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ నియజకవర్గంలో యూవజన కాంగ్రెస్ ను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్.మాజీ ఎంపీటీసీ సీత్య నాయక్.మైనంపల్లి ఉప సర్పంచ్ వెంకట్.మర్రిచెట్టు తండా ఉప సర్పంచ్ శ్రీను. చందంపేట మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్ నాయక్.యూవజన కాంగ్రెస్ నేతలు.వివిఆర్ ఎర్ర నగేష్, యన్ ఎస్ యు ఐనాయకులు ఎండి ఖదీర్.కుమార్ నాయక్..సేవ నాయక్ సాయి రాథోడ్ .బాబు వడిత్య హరి నాయక్. రెబల్ రమేష్. లచ్చిరామ్ నాయక్.మకట్ లాల్.తదితరులు ఉన్నారు....